



సచివాలయం ముందు నిరసన తెలుపుతున్న ఇంటి యజమాని నాగరాజు

యూట్యూబ్ రేటింగ్ పేరుతో మోసం

ఐదుగురు సైబర్ నేరగాళ్ల అరెస్టు
ఫేక్ అకౌంట్ల ద్వారా దుబాయ్‌లో డబ్బులు డ్రా
మీడియా సమావేశంలో 'అనంత' ఎస్పీ అన్బురాజన్ వెల్లడి





సైబర్ నేరగాళ్ల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అన్బురాజన్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తాము పంపిన యూట్యూబ్‌ను సబ్‌స్క్రైబ్ చేసి రేటింగు ఇచ్చినందుకు కమీషన్ల రూపంలో లక్షల ఆదాయం వస్తుందని చెప్పి మోసగించే సైబర్ నేరగాళ్లను అనంతపురం జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురిని అరెస్టు చేసి కటకటలా వెనక్కు పంపారు. దీనిఅసలు కింగ్‌పిన్ దుబాయ్‌లో ఉన్నట్టు గుర్తించారు. దీనికి సంబంధించిన వివరాలను అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ముందుగా డబ్బులు చెల్లిస్తే తాము యూట్యూబ్ వీడియోలను పంపుతామనివాటిని సబ్‌స్క్రైబ్ చేసి రేటింగు ఇస్తే అందుకు కమీషన్ వస్తుందని సైబర్ నేరగాళ్లు నమ్మబలుకుతారు. ఆ రకంగా మొదట్లో కొంత డబ్బును కమీషన్ రూపంలో ఇస్తారు. ఆ తరువాత డబ్బులు వేయించుకుని యూట్యూబ్ వీడియోలు పంపకుండా ఆపేసి డబ్బులను ఫేక్ అకౌంట్ల ద్వారా దుబాయ్‌కు తరలించి, అక్కడ డ్రా చేస్తారు.

బయటపడింది ఇలా...

అనంతపురం జిల్లా గార్లదిన్నెలో అనిల్‌కుమార్ అనే ప్రయివేటు చిరుద్యోగికి సైబర్ నేరాగాళ్ల మోసం చేశారు. టెలిగ్రాం మెసెంజర్‌లో ఈ ఏడాది సెప్టెంబరు 21వ తేదీన అనిల్‌కుమార్‌కు శ్వేత శర్మ పేరున లింకు వచ్చింది. డిజిటల్ వర్కులో పార్టుటైమ్ జాబ్ చేస్తే అదనపు ఆదాయం వస్తుందని ఆ మెసెంజరు సారాంశాన్ని దీన్ని చూసి ఆసక్తి చూపిన అనిల్‌కుమార్ వారి సూచనల మేరకు నిర్వాణ డిజిటల్ గ్రూపులో యాడ్ అయ్యాడు. ఈయనకు ప్రత్యేకంగా యూజర్ ఐడిని ఇచ్చారు. రూ.10 వేలు డబ్బులు కడితే వీడియోలు పంపుతామని దానికి సబ్‌స్క్రైబ్ చేసి రేటింగు ఇస్తే కమీషన్ వస్తుందని నమ్మించారు. తన వద్ద డబ్బుల్లేవంటే మొదట తామే చెల్లిస్తామని చెప్పి వీడియాలు పంపారు. దాన్ని అనిల్‌కుమార్ సబ్‌స్క్రైబ్ చేసి రేటింగు ఇచ్చాడు. దానికి రూ.800 కమీషన్ రూపంలో ఇచ్చారు. దీన్ని చూసి పది వేల రూపాయలు చెల్లిస్తే మరో వీడియో పంపుతామని చెప్పడంతో ఈసారి తానే స్వయంగా పది వేల రూపాయలు చెల్లించాడు. ఈసారి రూ.2625 కమీషన్ వచ్చింది. కమీషన్ పెరుగుతుండటంతో ఈసారి రూ.50,500 పంపమని సైబర్ నేరగాళ్లు అడిగారు. కమీషన్ వస్తోందన్న ఆశతో అడిగినంత డబ్బు చెల్లించాడు. ఎక్స్‌క్లూజివ్ డేటా అని చూపించి ఈసారి కమీషన్ ఇవ్వకుండా హోల్డ్‌లో పెట్టారు. రూ.1.50 లక్ష కడితే మరిన్ని వీడియోలు పంపుతామని చెప్పడంతో ఆ డబ్బును చెల్లించాడు. ఆ తరువాత కూడా కమీషన్ రాలేదు. ఎందుకు రాలేదని ప్రశ్నిస్తే ఈసారి రూ.4.99 లక్షలు కడితే కమీషన్ వస్తుందని చెప్పాడు. అంత డబ్బు కట్టలేనని చెప్పడంతో ఐడిని బ్లాక్ చేశారు. దీంతో తాను మోసపోయానని భావించిన అనిల్‌కుమార్ సైబర్ పోర్టల్ 1930కి ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా గార్లదిన్నె పోలీసులు దర్యాప్తును చేపట్టారు.

విచారణలో విస్తుగొలిపే విషయాలు

దీన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు విచారణ చేపడితే అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీనికి ఉత్తర భారతదేశానికి చెందిన ఒక వ్యక్తి అసలు సూత్రధారిగా ఉన్నాడు. ఈయన దుబాయ్‌లో ఉంటాడు. ఇక్కడ కొద్ది మందిని నియమించుకుని వారి ద్వారా అమాయకులకు వలవేయడం డబ్బులు తమ ఖాతాల్లో వేయించుకుని క్రిప్టో కరెన్సీ రూపంలో దుబాయ్‌కు తరలించి అక్కడ డ్రా చేసుకుంటున్నారు. ఇందుకు ఇక్కడ పనిచేసే వారికి ఒక్క శాతం కమీషన్ ఇస్తున్నారు. ఎన్‌సిఆర్‌బి పోర్టల్‌లో మొత్తం 1550 ఫిర్యాదులు ఈ రకమైనవి అందాయి. సుమారు 172 ఫేక్ అకౌంట్ల నుంచి రూ.350 కోట్లకుపైగా దుబాయ్‌కు తరలించినట్టు అంచనా. ఈ విచారణలో అనంతపురం జిల్లా పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వారికి కమీషన్‌లో రూపంలోనే రూ.20 లక్షలు అందినట్టు గుర్తించారు. ఇప్పటి వరకు జరిపిన విచారణ వరకు 16 ఫేక్ అకౌంట్లను గుర్తించి ఫ్రీజ్ చేయించారు.

అరెస్టు అయిన వారి వివరాలు

తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన మహమ్మద్ సమ్మద్, అదే జిల్లా వెంకటగిరికి చెందిన వెంకటాచలం, అనంతపురం నగరానికి చెందిన సంధ్యారాణి, ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన అజయ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన ఎం.సందీప్ అరెస్టు అయిన వారిలోనున్నారు.

అద్దె చెల్లించలేదని సచివాలయ భవనానికి తాళం

ప్రజాశక్తి-హిందూపురం

పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చింది. అయితే ఈ వ్యవస్థ తీసుకువచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంకా గాడిలో పడలేదు. సచివాలయ వ్యవస్థ ప్రారంభం సమయంలో పురపాలక సంఘంలో సచివాలయాలను ప్రారంభించడానికి భవనాలు లేకపోవడంతో కొన్ని ప్రాంతాలలో పాఠశాల భవనాలలో సచివాలయాలను ప్రారంభించారు. దీంతో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి అక్షింతలు వేయడంతో పాఠశాలలో ప్రారంభించిన సచివాలయాలను వెంటనే ఖాళీ చేసి అద్దె భవనాల్లోకి మార్చారు. అయితే ఆ అద్దెలను చెల్లించని స్థితిలో హిందూపురం పురపాలక సంఘం ఉంది. హిందూపురం పురపాలక సంఘంలో 43 సచివాలయాలు ఉన్నాయి. ఇందులో 9 సచివాలయాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. 3వ వార్డు ఆర్టీసీ కాలనీ, 4వ వార్డు త్యాగరాజు నగర్, సడ్లపల్లి, సూగురు, మోతకుపల్లి, ఆజాద్ నగర్, అరవింద నగర్, అహ్మద్ నగర్, సింగిరెడ్డిపల్లి ప్రాంతాలలో ఉన్న సచివాలయాలు అద్దెనివాసాల్లో ఉన్నాయి. ఇందులో ఆర్టీసీ కాలనీ నాల్గవ వార్డు సచివాలయానికి నాగరాజు తన భవానాన్ని అద్దెకు ఇచ్చాడు. అయితే ఆ భవనానికి నాలుగు నెలలుగా అద్దె చెల్లించలేదని ఇంటి యజమాని నాగరాజు సచివాలయానికి శుక్రవారం తాళం వేసి, భవనం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సచివాలయానికి సంబంధించి అద్దె చెల్లించాలని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ ఏ ఒక్కరు కూడా స్పందించలేదన్నారు. దీంతో విధి లేని పరిస్థితిలో సచివాలయానికి తాళం వేశానన్నారు. చెల్లించాల్సిన అద్దె మొత్తం చెల్లించి సచివాలయాన్ని వెంటనే ఖాళీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేయడంతో పురపాలక సంఘం అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ యజమానిని వెంటనే పిలిపించి చెల్లించాల్సిన నాలుగు నెలల అద్దెకు సంబందించి రూ. 24వేలను చెక్కు రూపంలో అందించారు. అదే విధంగా ఈ సచివాలయంతో పాటు మిగిలిన సచివాలయాలకు ఇవ్వాల్సిన అద్దెలు మొత్తం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ చెక్కు రూపంలో అందరికీ అందించారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

3.5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలో గంజాయి విక్రయించే ముఠాను అనంతపురం పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 3.50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కాన్ఫరెన్సు హాలులో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ అన్బురాజన్ వెల్లడించారు. అనంతపురం నగరంలోని భవాని నగర్‌లో ఉండే షేక్ సోనూ అనే మహిళ నుంచి శివ శంకర్ నాయక్, బోయ నరేష్‌లు నగరంలోని మిర్చి యార్డు వద్ద గంజాయి కొనుగోలు చేస్తుండగా వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 3.50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భవానినగర్‌కు చెందిన షేక్ సోనూ భర్త యాక్సిటెండ్‌లో మృతిచెందాడు. దీంతో ఆమె పుట్టింట్లో ఉంటోంది. తమ్ముడు బాబా ఫకృద్దీన్ గంజాయి వ్యాపారం చేస్తూ ఇటీవలనే పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ నేపథ్యంలో సులభంగా ఈ వ్యాపారం ద్వారా డబ్బులు సంపాదించవచ్చునని భావించిన సోనూ ట్రైనులో కాకినాడ జిల్లా తునికెళ్లి, అక్కడ కిలో రూ.10 వేలకు గంజాయిను కొనుగోలు చేసి తెచ్చింది. దీన్ని ఇక్కడ కిలో రూ.15 వేల నుంచి రూ.20 వేలకు విక్రయిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె నుంచి ఆత్మకూరు మండలం వేపచెర్ల గ్రామానికి చెందిన దొంగావత్ శివశంకర్ నాయక్, గుత్తికి చెందిన పీరం గణేశ్ కొనుగోలు చేస్తుండగా ముగ్గురిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు ఈ కేసును చేధించిన వన్‌టౌన్ సిఐ రెడ్డప్ప, ఎస్ఐ పి.వెంకటేశ్వర్లు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



ధర్నాలో పాల్గొన్న నాయకులు, మహిళా రైతులు, తదితరులు

నిరుపేదల పట్ల ఎందుకంత నిర్లక్ష్యం..?

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. ఇంతియాజ్

ప్రజాశక్తి -పెనుకొండ

నిరుపేదల పట్ల అటవీ శాఖ అధికారులకు నిర్లక్షం ప్రదర్శించడం తగదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. ఇంతియాజ్ అన్నారు. వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ రొద్దం మండలం కోగిర రెవెన్యూ పొలంలో 667, 668,669 సర్వే నంబర్లలో గల ప్రభుత్వ మిగులు భూమిని కోగిర, శ్యాపురం, కంబాలపల్లి, బొక్సం పల్లి, బీదాను పల్లి గ్రామాలకు చెందిన దళిత, గిరిజన సాగుదారులు సాగు చేసుకుంటున్నారని అన్నారు. వీటిని అసైన్మెంట్ చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని సంబందింత రెవిన్యూ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేశామని తెలిపారు.అధికారులు ఇది తమ పరిధి కాదని ఆ భూమి అటవీ శాఖ పరిధిలోకి వస్తుందని చెప్పారన్నారు. దీంతో సమస్యను అటవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. బలహీన వర్గాలకు చెందిన భూమి లేని నిరుపేదలు ఈ భూమిలో కందులు, జొన్నలు, కొర్రల పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే అటవీశాఖ పేరు చెప్పి టింబక్ట్ సంస్థ పేదలను భయభ్రాంతులకు గురి చేస్తూ సాగు భూములకు అడ్డు పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసంస్థపై స్థానిక పోలీస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. పేదలు సాగులో ఉన్న భూములు అటవీ శాఖ పరిధిలో ఉన్నాయా లేవా అనే సమాచారం రాత పూర్వకంగా ఇవ్వాలని అక్టోబర్ 28న దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు అటవీశాఖ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని అన్నారు. అటవీశాఖ అధికారులకు పేదలంటే ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్,జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, గ్రామస్తులు అనిత, నరసింహులు, రామాంజనమ్మ, మారుతి, బాలునాయక్, అంజనప్ప, ఆటో యూనియన్ నాయకులు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ బీడీ, సిగార్ కార్మిక సంఘం కన్వీనర్ ఓబులు

ప్రజాశక్తి కదిరి అర్బన్



బీడీ కార్మికులతో మాట్లాడుతున్న ఓబులు

బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ బీడీ, సిగార్ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ ఓబులు డిమాండ్ చేశారు. ఈనెల 27, 28న విజయవాడలో జరుగుతున్న కార్మిక కర్షక మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కదిరి పట్టణంలో కంచుకోట, జవుకుపాల్యం వీధిలో బీడీ కార్మిక సంఘం నాయకులు, సిఐటియు నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వినాశకర కార్పొరేట్‌కు వంతపాడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో 30 వేల మంది బీడీ కార్మికుల పనిచేస్తున్నారనివీరికి పిఎఫ్, ఇఎస్ఐతో పాటు సంక్షేమ చట్టాల అమలు కావడం లేదన్నారు. రోజుకు 10 గంటల దాకా పనిచేస్తే వెయ్యి బీడీలు చుట్టలేని పరిస్థితి ఉందన్నారు. అయితే యాజమాన్యాలు తరుగు కింద వంద బీడీలు తీసివేసి తొమ్మిది వందల బీడీలకే లెక్క కట్టే పరిస్థితి ఉందన్నారు. యాజమానులతో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ సంక్షేమ చట్టాలు అమలు అయ్యేటట్లు చేయాలన్నారు. ఈ- శ్రమ కార్డుదారులకు సంక్షేమ చట్టాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలని నిరసిస్తూ కార్మిక, రైతు ఐక్య పోరాటంలో భాగంగా నవంబర్ 27, 28 వ తేదీన విజయవాడలో తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి బీడీ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, తాజుద్దీన్, ఫాజిల్, బీడీ కార్మిక సంఘం నాయకులు మున్ని, అమ్మజాన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-లేపాక్షి

మండల పరిధిలోని కొండూరు జడ్పి హైస్కూల్‌లో శుక్రవారం 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు బాల్యవివాహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సిడిపిఒ రెడ్డిరమణమ్మ, జిల్లా కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ చదువు కోవడం బాలల హక్కు అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. పోషకాలు కలిగిన భోజనం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఫణికుమార్, అంగన్వాడీ సూపర్‌వైజర్ జయమ్మ, ఉపాధ్యాయులు, కంచిసముద్రం సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్



విడియో కాన్ఫరెన్సులో కలెక్టర్, జేసీ

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పుట్టపర్తి నుంచి కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న ఫారాలు, ముసాయిదా జాబితా పై ఓట్ల చేర్పులు తొలగింపులు సవరణలు రాజకీయ పార్టీల ఫిర్యాదులు ఈ రోల్ పై ఫిర్యాదులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కమిషన్ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాజకీయ పార్టీ నాయకుల సలహాలు సూచనలు ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గడువులోగా నిబంధనల ప్రకారం ఓట్ల చేర్పులు తొలగింపులు సవరణలు పూర్తి చేస్తామని తెలిపారు. 30 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫారాలను పరిష్కరిస్తామన్నారు. ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు కదిరి వంశీకృష్ణారెడ్డి, ధర్మవరం రమేష్ రెడ్డి, పుట్టపర్తి భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సత్యసాయి జయంతి వేడుకలు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

సత్యసాయి 98వ జయంతి వేడుకలు శుక్రవారం తో ముగిశాయి. ఈనెల 18 నుంచి 24 వరకు ఈ వేడుకలు జరిగాయి. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వారం రోజులపాటు ప్రశాంతి నిలయంలో దేశ విదేశీ భక్తులకు పర్యాటకులకు పుట్టపర్తి పరిసర ప్రాంతాల ప్రజలకు అన్నదాన ప్రసాదాలు ట్రస్టు పంపిణీ చేసింది. అంతేగాక విదేశీ స్వదేశీ వైద్య నిపుణులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా 22వ తేదీన ట్రాఫిక్ మళ్లింపు తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. 23న జరిగిన స్వర్ణ రథోత్సవం పలువురిని ఆకట్టుకుంది. మున్సిపాలిటీ పరిధిలో తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలున్నాయి. పారిశుధ్య విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబడింది. రవాణా సౌకర్యానికి సంబంధించి ఆర్టీసీ అధికారులు తగిన బస్సు సౌకర్యం కల్పించారు. అయితే ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల నిర్వాహకులు జయంతి వేడుకలకు వచ్చిన భక్తులతో అధికంగా డబ్బులు వసూలు చేసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. సత్యసాయి వేడుకల సందర్భంగా సాయి విద్యార్థులు నిర్వహించిన సంగీత కచేరి, నాటికలు ఆకట్టుకున్నాయి.

నిరసన ర్యాలీకి రాకపోతే వేతనాలు కట్...

వార్డు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు కౌన్సిలర్ బెదిరింపు
సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్న వాయిస్ రికార్డ్

ప్రజాశక్తి హిందూపురం

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వ్యతిరేకంగా అధికార పార్టీ నేడు చేపట్టిన నిరసన ర్యాలీకి పట్టణ వ్యాప్తంగా ఉన్న వార్డు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు హుకుం జారీ చేశారు. ఈ విషయాన్ని ఆయా వార్డు ప్రజాప్రతినిధులు వారి వార్డు పరిధిలోని వాలంటీర్లకు, సచివాలయ ఉద్యోగులకు ఫోన్ చేసి మరీ ఒత్తిడి తెస్తున్నారు, నిరసన ర్యాలీకి రాకపోతే వేతనాలలో కోత విధిస్తామని బెదిరిస్తున్నారు. దీనికి సంబంధించిన వాయిస్ రికార్డ్ శుక్రవారం సాయంత్రం నుంచి సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

ప్రజాశక్తి - చిలమత్తూరు

విద్యార్థులుచ ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు. దేశవ్యాప్త శాస్త్ర ప్రచార ఉద్యమంలో భాగంగా చిలమత్తూరు మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మూఢ నమ్మకాలు పెరిగిపోతున్న నేపథ్యంలో జెవివి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నవంబర్ 7 నుండి 2024 ఫిబ్రవరి 28 వరకు శాస్త్ర ప్రచార ఉద్యమం చేపడుతున్నామని అన్నారు. జీవపరిణామ క్రమం, విశ్వపరిణామ క్రమం, సమాజ పరిణామ క్రమం అనే అంశాలు తెలియని వాళ్ళు పాలకులుగా ఉన్నప్పుడు దేశం అశాస్త్రీయ పద్ధతులలో ముందుకు పోతుందని అన్నారు. ప్రస్తుతం దేశంలో పాలకులు సూడో సైన్స్‌ను ముందుకు తీసుకెలుతున్నారని అన్నారు. మూఢ నమ్మకాలు పెరిగిపోయి తల్లిదండ్రులు వారి బిడ్డలను చంపుకుంటున్నారని అన్నారు. అలాంటి సంఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరి పై ఉందని అన్నారు. అందుకనే శాస్త్రీయ యాత్ర చేపడుతున్నామని అన్నారు. కరోనా సమయంలో శ్రీకృష్ణదేవరాయుల విశ్వ విద్యాలయ వీసీకరోనా నియంత్రిస్తామని యజ్ఞాలు, యాగాలు చేయడం చూస్తే విద్యార్థులలో మూఢనమ్మకాలను ప్రోత్సహించినట్లైందని అన్నారు. ఇలాంటి వాటిని వ్యతిరేకిస్తూ సమాజాన్ని శాస్త్రీయంగా చైతన్యం చేసేందుకు ఈ యాత్ర కొనసాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవీవీ పూర్వ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ హరి గంగాధర్, ప్రిన్సిపల్ నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : జెవివి ఆధ్వర్యంలో చేపట్టిన నేషనల్ సైంటిఫిక్ టెంపర్మెంట్ కాంపెయిన్ లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పరిటాల డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, జెవివి రాష్ట్ర పూర్వ కార్యదర్శి కె.శ్రీనివాస్,జెవివి జిల్లా కార్యదర్శి హరి, వైస్ ప్రిన్సిపల్ జయప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 1988 ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే సందర్భంగా జెవివి ఏర్పడినప్పటి నుంచి సైన్స్ ఆవిష్కరణ ఫలాలు ప్రజలందరికీ అందాలని జెవివి ప్రచారం చేస్తోందని తెలిపారు. ప్రశ్నించే తత్వం అలవాటు అయినప్పుడు సబ్జెక్టు తెలుస్తుందన్నారు. జెవివి మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ ప్రజలకు విజ్ఞానం అందించే పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

పుట్టపర్తి అర్బన్ : కొత్తచెరువు మండల పరిధిలోని ఖండ్ర ఒడ్లపల్లికి చెందిన హనుమంతరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి భార్య లక్ష్మీదేవికి సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా సిఎం సహాయ నిధి చెక్కును అందజేశామన్నారు. ప్రమాదంలో ఎవరు మృతి చెందినా వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల సమ్మె నోటీసు

అమరాపురం : మండల పరిధిలోని వి.అగ్రహారం గ్రామపంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణకు శుక్రవారం అంగన్వాడీ మండల యూనియన్ అధ్యక్షురాలు అనసూయ తోటి అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి డిసెంబర్ 8వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి అంగన్వాడీ కార్యకర్తల సమ్మె ఉంటుందని నోటీసు అందజేశారు. వారు మాట్లాడుతూ వేతనాల పెంపు, గ్రాట్యుటీ, పెన్షన్, తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

నేడు కొత్తచెరువులో 'గడప గడపకు..'

కొత్తచెరువు : స్థానిక 1, 2 సచివాలయాల పరిధిలో శనివారం(నేడు) పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ' మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని వైసిపి మండల కన్వీనర్ జగన్నాథన్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచి రాధాచౌనాగరాజు తెలిపారు. ఇందులో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

అంగన్వాడీల కమిటీలు ఏర్పాటు

మడకశిర : మండల పరిధిలోని కల్లుమర్రి, అగ్రంపల్లి అంగన్వాడీ సెంటర్లలో శుక్రవారం అంగన్వాడీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు సర్పంచి గంగమ్మనాగరాజు తెలిపారు. కార్యక్రమంలో నాగరాజు, అంగన్వాడీ టీచర్స్ నాగమణి, ఉషారాణి, నాయకులు వీరక్కాతప్ప, సదశివారెడ్డి, మారుతిరెడ్డి, శ్రీరామప్ప, తల్లితండ్రులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

లేపాక్షి : స్థానిక దుర్గావీరభద్రస్వామి దేవస్థానములు నూతన ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. దరఖాస్తులు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి కలిగిన వారు 20 రోజుల్లోపు జిల్లా దేవాదాయ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

హిందూపురం : పట్టణంలో వెలసిన శ్రీపేట వెంకటరమణస్వామి, సూగూరు ఆంజనేయ స్వామి దేవస్థానముల నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంహెచ్. నరసింహమూర్తి, బి.నరసింహరాజు తెలిపారు. ఆసక్తిగల వారు 20రోజుల్లోపు దరఖాస్తులను జిల్లా దేవాదాయశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

నేడు ఆర్టీసీ డయల్ యువర్ ఆర్ఎం

పుట్టపర్తి క్రైమ్ : జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో శనివారం(నేడు) ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 'డయల్ యువర్ ఆర్ఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపిఎస్ ఆర్టీసీ రవాణాకు సంబంధించి సమస్యలు, సలహాలు, సూచనలను 99592 25662 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపవచ్చన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ముదిగుబ్బ : 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టిడిపి నాయకులు పట్టణంలోని 55వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల మనోహర్, అశోక్, చంద్రసేన, నారాయణస్వామి, గడ్డం మోహన, గాజుల చంద్ర పాల్గొన్నారు.

ఆసుపత్రిలో భోజనం ప్యాకెట్లు పంపిణీ

ధర్మవరం టౌన్ : ప్రతి ఒక్కరూ మానవసేవను అలవాటు చేసుకోవాలని శ్రీసత్యసాయి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. కాకి ఆయాన్ సాయి, ఉపేంద్రనాథ్ సహకారంతో వారు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి భోజన ప్యాకెట్లు, గర్భిణులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

హిందూపురం : ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జెవికె.రాము ఎంపికయ్యారు. దీంతో శుక్రవారం పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం నాయకులు రామును కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సహ కార్యదర్శి మేడం వరప్రసాద్, డైరెక్టర్లు మానెపల్లి నగేష్, ఎం.ఎల్.విజయ్‌కుమార్, కట్టా గోకుల్, శ్రీరాములు, గోరంట్ల మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.



జెవికె రామును సన్మానిస్తున్న సంఘం నాయకులు

పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కెవిపిఎస్ ధర్నా

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలో పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ స్థలాలకు వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు హనుమయ్య, సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ అనుభవంలో ఉన్న వడ్డెర కుటుంబాలకు పొజిషన్ సర్టిఫికెట్స్, దళితులకు ఇళ్ల స్థలాలు చూపాలని 4 నెలల క్రితం జిల్లా కలెక్టర్, గ్రామ సచివాలయం, తహశీల్దార్ కార్యాలయాల్లో వ్యక్తిగతంగా దరఖాస్తులు చేసుకున్నా ఫలితం లేదన్నారు. ఇకనైనా నిర్ధిష్ట గడువు లోపు దరఖాస్తుదారులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చేంత వరకూ ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. దీంతో తహశీల్దార్ రంగనాయకులు నిరసనకారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పట్టాలు ఇచ్చి దశాబ్దాలు గడిచినా ఇళ్లు ఎందుకు కట్టుకోలేదని ప్రశ్నించారు. దీంతో పేదలు న్యాయం చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేయగా స్పందించిన తహశీల్దార్ వారంలో సమస్యను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ధర్నాలో సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, దరఖాస్తుదారులు రామ లక్ష్మమ్మ, రహంతుల్లా, శ్రీరాములు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన కెవిపిఎస్ నాయకులు, పేదలు

చేనేత పరిశ్రమను కాపాడుకుందాం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పాలకుల నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన చేనేత పరిశ్రమను కాపాడుకుందామని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనంద్‌ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్ పిలుపునిచ్చా రు. పట్టణంలో శనివారం (నేడు) నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి చేనేత సంఘాల నాయకులు, వీవర్స్, కార్మికులు, చేనేత కుల సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. పట్టణంలోని శమీనారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం చేనేత కుల సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో చేనేతలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్పా చేనేత వ్యవస్థపై దృష్టి సారించలేదన్నారు. ముఖ్యంగా చేనేతలకు ఏ పార్టీ కూడా అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదన్నారు. ఇకపై చేనేతలకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో పాటు చేనేత మంత్రి పదవి ఇవ్వాలని, అలాంటి పార్టీకే మా మద్దతు ఇస్తామన్నారు. సమావేశంలో చేనేత కుల సంఘ జాతీయ కమిటీ సభ్యులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడిపల్లి రాజ, జాతీయ మహిళా నాయకురాలు జయశ్రీ, ధర్మవరం పట్టుచీరల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు గిర్రాజు రవి, గౌరవాధ్యక్షుడు పోలా వెంకట నారాయణ, నాయకులు గిర్రాజు నగేశ్, గిర్రాజు శశి, గిర్రాజు నాగరాజు, గడ్డం పార్థసారథి, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, జక్కా చిన్న శింగరయ్య పాల్గొన్నారు.



ఐక్యంగా చేనేత రంగాన్ని కాపాడుకుందామంటున్న చేనేత సంఘాల నాయకులు

అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సిఎం జగన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి అర్బన్

అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సిఎం జగన్ అని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 5వ వార్డు వైసిపి కార్యాలయంలో శుక్రవారం సాయి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. జగనన్న కాలనీలు నిర్మిస్తూ పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. టిడ్కో గృహాల మొండి గోడల వద్ద సెల్ఫీ తీసుకొని ఇదే అభివృద్ధి అని చెప్పుకుంటున్న 'కందికుంట'కు అభివృద్ధికి అర్థం తెలియదన్నారు. హిందూపురం రహదారి వద్ద కందికుంట కబ్జా చేసిన స్థలం వద్ద సెల్ఫీ తీసి పెట్టాలని సవాల్ చేశారు. రహదారులకు మేమే అనుమతులు తెచ్చామని చెప్పుకుంటున్న కందికుంట పనులను ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కందికుంట చేస్తున్న సవాళ్లకు, బెదిరింపులకు బెదిరే వారెవరూ లేరన్నారు. త్వరలోనే పేదల సొంతింటి కల నెరవేర్చేలా మున్సిపాలిటీ పరిధిలో 3 జగనన్న లేఅవుట్లు పనులు చేస్తున్నామని, త్వరలోనే వారికి అందిస్తామన్నారు. అంతకుముందు సచివాలయం వద్ద వైసిపి జెండాను, డిజిటల్ బోర్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు సాయిప్రణీత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ఆలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-బుక్కపట్నం

దేవాదాయ మాన్యం భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని బుచ్చయ్యగారిపల్లి సమీపంలో వెలసిన బసవేశ్వరస్వామి ఆలయ భూమిని కొందరు ఆక్రమించాలని దినపత్రికల్లో వార్తలు రావడంతో స్పందించిన అధికారులు భూమిని పరిశీలిం చి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నాలుగెకరాల భూమిని బసవేశ్వర స్వామి ఆలయానికి చెందిందని రికార్డులు తయారు చేయాలని తెలిపామన్నారు. మాన్యం భూములు దేవాదాయ శాఖకే చెందుతాయని ఇతరులు ఆక్రమిస్తే చర్యలు తీప్పవని హెచ్చరించారు. అనంతరం కమిటీ సభ్యులు డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంజీవ రాయుడు, నాగభూషణం, దాసరి శ్రీనివాసులు, సతీష్‌కుమార్, బాలాజీ, దస్తగిరి పాల్గొన్నారు.



ఆలయ కమిటీతో చర్చిస్తున్న దేవాదాయ శాఖ ఇఒ ఈశ్వర్‌రెడ్డి

'అభివృద్ధి ఏంటో ప్రజలకు చూపించు' : కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు సెల్ఫీ ఛాలెంజ్ చేశామని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. కందికుంట శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, మంజూరు చేయించిన నిధుల గురించి స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు వివరించాలని సవాల్ చేశారు. కెసివిఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ రహదారులకు సంబంధించి అప్పట్లో టెండర్లు దక్కించుకుందని 2019 ఎన్నికల అంతరం ప్రభుత్వం మారగా స్థానిక ప్రజాప్రతినిధి కాంట్రాక్టర్ అవతారమెత్తి ఆ సంస్థకు చెందిన పనులను చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఆ తర్వాత ఆయనకు చెందిన సంస్థ సబ్ కాంట్రాక్ట్ తీసుకొని గాండ్లపెంట నుంచి ఎన్‌పికుంట వరకూ గుంతలు తీసి పూడ్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

సంఘాలపై శిక్షణ

మడకశిర : పట్టణంలోని చైతన్య మండల సమాఖ్యలో శుక్రవారం ఏరియా కోఆర్డినేటర్ ఎస్ఆర్.నాగరాజు అధ్యక్షతన రైతు ఉత్పత్తిదారులకు సంఘాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2 రోజులు నిర్వహించే ఈ శిక్షణకు మొదటి రోజు 30 మంది ఎస్‌పిజి లీడర్లు హాజరయ్యారు. ఎసి నాగరాజు ఎస్‌పిజి సంఘ సభ్యులకు రైతుల ప్రత్యేకత, ఆవశ్యకత, సేంద్రియ ఎరువులు, పశు పోషణ, సంరక్షణపై వివరించారు. ఎఫ్‌బిఒ నాగరాజు ఎఫ్‌బిజి సంఘాల లాభాలు, ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఎల్‌సి లక్ష్మీకాంత, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎసి నాగరాజు

డార్విన్ పాఠ్యాంశం తొలగింపు అమానుషం

హిందూపురం : 10 తరగతి సిలబస్‌లో డార్విన్ పాఠ్యాంశాన్ని తొలగించడం అమానుషమని జెవివి జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈటి రామ్మూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ మురళీమోహన్ అధ్యక్షతన ఎవల్యూయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ప్రిన్సిపల్ మురళీమోహన్, అధ్యాపకులు అల్తాఫ్ హుస్సేన్, సుధానందిని, విద్యార్థినులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెవివి జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈటి రామ్మూర్తి

కాటమయ్యస్వామి గ్రామోత్సవం

బత్తలపల్లి : కార్తీక మాసం పురష్కరించుకుని మండల పరిధిలోని ఈదుల ముష్టూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం కాటమయ్యస్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం కెకె.అగ్రహారం గ్రామం వెళ్లి అక్కడ గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు. ప్రజలు పాల్గొన్నారు.



యాంటీబయోటిక్స్‌పై అవగాహన కల్పిస్తున్న డిఎంహెచ్ఒ ఎస్‌వి.కృష్ణారెడ్డి

యాంటీబయోటిక్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రపంచ యాంటీబయోటిక్స్ నిరోధకత వారం(ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకూ)గా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారులు తెలిపారు. పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన యాంటీ బయోటిక్ అవగాహన సదస్సుకు జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. యాంటీబయోటిక్స్ వాడటంలో గైడ్‌లైన్స్ పాటించాలని, చేతులు శుభ్రంగా కడగడం వల్ల బ్యాక్టీరియా వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. అనవసరంగా యాంటీబయోటిక్స్ వాడటం వల్ల బ్యాక్టీరియా నిరోధకత వస్తుందని తద్వారా సిప్స్ లాంటి ప్రాణాంతక పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కావున డాక్టర్ అనుమతి లేకుండా ఎటువంటివీ వాడకూడదని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హేమ, డాక్టర్ జ్యోత్స్న, తిప్పేంద్ర నాయక్, డిఐఒ కృష్ణయ్య, డిపిఒ నాగరాజు, ఆశా కోఆర్డినేటర్ త్రిలోక్, ఎఎంఒ లక్ష్మీనాయక్, సిహెచ్ఒ నాగేష్, పిహెచ్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైసిపి నాయకులు

'ఉయ్యాలవాడ'కు నివాళి

ప్రజాశక్తి-హిందూపురం

భారత తొలి స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశానికి చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో గుడ్డంపల్లి వేణురెడ్డి, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి, ఎంపిటిసిలు ధనంజయరెడ్డి, బోర్ల అంజనరెడ్డి, సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి, నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, రెడ్డి జెఎసి నియోజకవర్గ కన్వీనర్ పరమేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు బసిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, హేమంత్ రెడ్డి, రమేష్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, రాకేష్‌రెడ్డి, పవన్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఆంధ్రో మెడ లోకేషన్ కార్యాలయంలో రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లోకేషన్ ఉన్నతాధికారి శ్రీధర్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యాపారులకు ఆంధ్రో మెడ ప్రయివేట్ కంపెనీ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. సాధారణ, మధ్యతరగతి ప్రజలకు ఈ కంపెనీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ సేల్స్ మేనేజర్స్ రాజేష్ కుమార్, విజయ్‌కిరణ్, బ్రాంచ్ మేనేజర్ హరీష్, ప్రసన్నకుమార్, ఆంజనేయులు, దామోదర్, వెంకటరాముడు, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడి ఆత్మహత్యాయత్నం

గోరంట్ల రూరల్ : ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని శీనాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా కె.శ్రీనివాసులు(30) జొన్న పంటకు ఉపయోగించే పురుగుమందు తాగి అపస్మాక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు వెంటనే గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో హిందూపురం అక్కగి నుంచి అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మూడు ఇళ్లలో చోరీలు

బత్తలపల్లి : బత్తలపల్లిలో గురువారం రాత్రి తాళం వేసి ఉన్న మూడు ఇళ్లలో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. స్థానిక ఎస్సీ కాలనీలోని మాతంగి శంకర్ ఇంట్లో దొంగలు ప్రవేశించి జత కమ్మలు, 6 చిన్న ఉంగరాలు, వెండి గొలుసు, 2 వెండి కడియాలు, బిసి కాలనీలోని ఆదినారాయణమ్మ ఇంట్లో 3 జతలు కమ్మలు, వెండి గొలుసులు, ఆదెమ్మ ఇంట్లో 3 చిన్న ఉంగరాలు, జత వెండి గొలుసులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాత్రి వేళ గస్తీని ముమ్మరం చేస్తామని, రాత్రివేళ అనుమానాస్పదంగా కనిపిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రొద్దం : మండల పరిధిలోని సానిపల్లి గ్రామానికి చెందిన ఈడిగ శ్రీరాములు అక్టోబర్ 21వ తేదీ పెనుకొండ–పావగడ ప్రధాన రహదారిలో కర్నాటక సరిహద్దు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతుండగా శుక్రవారం మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని స్వగ్రామం తీసుకు రాగా విషయం తెలుసుకొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమెతో పాటు మాధవనాయుడు, వెంకటరమణ, సర్పంచి నరసింహులు, మంజునాథ్, ఉమాశంకర్, తదితరులు ఉన్నారు.

ముదిగుబ్బలో పిడుగుపాటు

ముదిగుబ్బ : స్థానిక సాయినగర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం వర్షం కురుస్తున్న సమయంలో పిడుగు పడింది. ఓ చెట్టును చీల్చుకుంటూ పిడుగు పడడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు.

రైతు ఆత్మహత్యపై ఆర్‌డిఒ విచారణ

నంబులపూలకుంట : మండల పరిధిలోని గోకనపల్లి పంచాయతీకి చెందిన రైతుఏ కొవ్వూరి వెంకటరమణ(33) వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుండేవాడు. తన వ్యవసాయ భూమితో పాటు కౌలుకి తీసుకొని వివిధ పంటలు సాగుచేశాడు. ఈ క్రమంలో ప్రయివేటు వ్యక్తుల వద్ద అప్పులు చేశాడు. అయితే పంటలు చేతికందక నష్టాలు రావడంతో అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో రెండు నెలల క్రితం దిక్కుతోచని స్థితిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయంపై శుక్రవారం ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ సమక్షంలో ఎడిఎ సత్య నారాయణ, సిఐ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ నరేంద్రకుమార్, ఎఒ లోకేష్‌రెడ్డి, విఆర్ఒ దీపిక విచారణ చేపట్టారు. నివేదికను ప్రభుత్వానికి పంపి, రైతు కుటుంబానికి నష్టపరిహారం వచ్చేలాగా చూస్తామని తెలిపారు.

1770 సర్వే నెంబర్‌పై విచారణ

కదిరి టౌన్ : స్థానిక హిందూపురం రోడ్డులో సర్వే నెంబర్ 1769, 1770లలో గతంలో భవన నిర్మాణ కార్మికులకు ఇంటి నివేశన పత్రాలు మంజూరు చేశారు. ఈ సర్వే నంబర్లలో కొందరు నకిలీ పట్టాలు సృష్టించి కబ్జాకు పాల్పడ్డారని ఆరోపిస్తూ 1949 రిజిస్టర్ నెంబర్‌కు చెందిన భవన కార్మికుల సంఘం సభ్యులు గత సోమవారం జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జెసి ఆదేశాల మేరకు శుక్రవారం ఇన్‌ఛార్జి తహశీల్దార్ సునీత సర్వే నెంబర్ 1770లో స్థలం వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. విచారణ పూర్తయ్యేంత వరకూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టారాదని ఆమె ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ కార్మికులు తప్ప వేరే వారు ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సర్వే నంబర్లలో సోమవారం విఆర్ఒలు, సర్వేయర్ల బృందంతో సర్వే చేపట్టి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆమెతో పాటు రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, విఆర్ఒలు, అటెండర్ రవి ఉన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమం పట్టని ప్రభుత్వం

ప్రజాశక్తి -పెనుకొండ

వైసిపి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ధ్వజమెత్తారు. ఆమె శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆటో డ్రైవర్లను కలిసి వారి స్థితిగతులపై చర్చించారు. ఆమె మాట్లాడుతూ నిబంధనల పేరుతో పోలీసుల వేధింపులు, జరిమానాలతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం ఒక కిలోమీటరైనా సరిగా రోడ్లు లేవన్నారు. పొరపాటున ప్రమాదాలు జరిగితే వారి కుటుంసభ్యులు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, శ్రీరాములు, సూర్యనారాయణ, గోపాల్, త్రివేంద్రనాయుడు, బాబుల్‌రెడ్డి, సనాఉల్లా, బాలాజీనాయక్, మారుతిప్రసాద్, వాసుదేవరెడ్డి, రాంపురం అంజి, మంజు, గోవిందప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలయ కమిటీతో చర్చిస్తున్న దేవాదాయ శాఖ ఇఒ ఈశ్వర్‌రెడ్డి

తాగునీటి పైపులైన్ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-మడకశిర

మండల పరిధిలోని కల్లుమర్రి పంచాయతీకి చెందిన గ్రామాల్లో తాగునీటి సమస్యను తీర్చడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సర్పంచి గంగమ్మనాగరాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అగ్రంపల్లి గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా పైప్‌లైన్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. సర్పంచి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడానికి తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పైపులైన్ తవ్వించే పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ వరదరాజు, అగ్రికల్చర్, ఇంజినీర్ అసిస్టెంట్లు విజయ్, వినయ్, నాయకులు క్రిష్ణారెడ్డి, సదాశివరెడ్డి, మారుతిరెడ్డి, శ్రీరామప్ప, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి పైపులైన్ ఏర్పాటుకు పనులు చేపడుతున్న సర్పంచి గంగమ్మనాగరాజు

శ్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి-బత్తలపల్లి

బత్తలపల్లిలో శ్మశానవాటిక స్థలం రాత్రికి రాత్రే కబ్జాకు గురైందని సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ ఆరోపించారు. కబ్జాకు గురైన శ్మశానవాటిక స్థలాన్ని శుక్రవారం ఆయన రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుళ్లాయప్పతో కలిసి పరిశీలించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ పూర్వం నుంచి బత్తలపల్లి–తాడిపత్రి ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్మశానవాటిక స్థలం ఆక్రమణకు గురైందని సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో నెల రోజుల నుంచి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ చూపి కబ్జాకు సహకరించిన స్థానిక అధికారులను సస్పెండ్ చేసి శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.

సులభ పద్ధతిలో విద్యాబోధన

బత్తలపల్లి : విద్యార్థులకు సులభతర మైన పద్ధతిలో విద్యాబోధన చేయాలని ఎంఇఒ సుధాకర్‌నాయక్ ఉపాధ్యాయు లకు సూచించారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని తంబాపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించి సిలబస్‌ఐ ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన పదార్థాలు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

రొద్దం : నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు వాల్మీకి చంద్రశేఖర్ తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బికె పార్థసారథి కుమారుడు, అల్లుడు సాయికళ్యాణ్, శశిభూషన్ వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆ గ్రామం వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, టిడిపి మండల కన్వీనర్ నరహరి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ఇసి.హరీష్, తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

అనాథాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని కొత్తపేట ఎస్‌పిసిఎస్ హైస్కూల్ ఉపాధ్యాయ దంపతులు ఎం.లతాదేవీ, ఎం.నాగరాజు మ్యారేజ్ డే సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో ఉన్న అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎం.ప్రణిత, ఎం.ప్రణయ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలానికు ప్రత్యేక బస్సు

ధర్మవరం టౌన్ : ఈ నెల 26వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మవరం ఆర్టీసీ డిపో నుంచి ఉదయం 6 గంటలకు ధర్మవరం మీదుగా కానిపాకం, అరుణాచలంకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్టు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. రాను పోను ఛార్జీలు రూ. 1,200 అన్నారు. వివరాలకు 73828 60947, 73828 60418 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

గర్భిణులకు పండ్లు పంపిణీ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం మానవతా సంస్థ ఆధ్వర్యంలో గర్భిణులకు డాక్టర్ ప్రియాంక పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా దాత లయోలా స్కూల్ అధినేత శంకర్ నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, కార్యదర్శి చిన్నప్ప, డైరెక్టర్లు వేణుగోపాల్, మంజునాథ్, కృష్ణయ్య, రామకృష్ణ, హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

26న కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న ఆది గురు ఉచిత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నాగలూరు గ్రామంలోని వీరేకేశవ తోటలో కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు గొర్ల నారాయణ రెడ్డి తెలిపారు. వనభోజన మహోత్సవంలో ఉసిరి చెట్టుకు పూజ, శివునికి అభిషేకాలు, అనంతరం కూచిపూడి, భరతనాట్యం, కోలాటం, వివిధ రకాల పాటలు, నృత్యాలు, గేమ్స్, దీపోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయ దుస్తులతో హాజరు కావాలని తెలిపారు.

జగన్ హయాంలో ప్రజల వద్దకు పాలన

' వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కదిరి అర్బన్

ఎపిలో అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తెచ్చిన ఘనత సిఎం జగన్‌దే అని ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి కొనియాడారు. పట్టణంలోని రెవెన్యూకాలనీ వార్డు సచివాలయం పరిధిలో శుక్రవారం ' వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలనే కాకుండా చెప్పనటువంటి హామీలనూ అమలుచేశామని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, వైసిపి ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తారురోడ్డు ప్రారంభం

తనకల్లు : మండల పరిధిలోని చీకటిమానిపల్లి, సిజి ప్రాజెక్టు రోడ్డు నుంచి యర్రబల్లి, కర్నాటక రాష్ట్ర సరిహద్దు వరకూ రూ. 122 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన తారురోడ్డును ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ సహకారంతో నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామానికి అప్రోచ్ రోడ్లు వేశామన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించే వైసిపి ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులునాయుడు, మల్‌రెడ్డిపల్లి సర్పంచి శైలజఅమూల్యనాథ్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, శంకర, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

మడకశిర : సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. రొళ్ల మండల పరిధిలోని గుడ్డగురికి గ్రామంలో నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైసిపిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో , ఎంపిడిఒ ఆజాద్, హసీనా సుల్తానా, జడ్పిటిసి అనంతరాజు, వైసిపి మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు నాగేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని బూదిలి సచివాలయంలో నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో గోరంట్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే సిఎం జగన్ ధ్యేయం అన్నారు. అనంతరం వారు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గత టిడిపి ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి మధ్య తేడాను వివరించారు. కార్యక్రమంలో సర్పంచి రామాంజనేయులు, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : రాష్ట్రంలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ పేద ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న సిఎం జగన్‌ను మరోమారు ఆశీర్వదించాలని ఎంపిపి బగ్గిరి త్రివేణిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపిడిఒ సాయిమనోహర్ కోరారు. మండల పరిధిలోని ఈదులముష్టూరు సచివాలయంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ పథాకా ల వివరాలు కూడిన పోస్టర్లను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, బగ్గిరి భయపరెడ్డి, ముష్టూరు నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బండి నాగభూషణ, ముసలప్ప, రామచంద్ర, ఉపసర్పంచి రాజశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, చిట్టిబాల ఆనందరెడ్డి పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండా సచివాలయంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి ఆదినారాయణయాదవ్ మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరిగిందని, ఆయా పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సివి.నారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుమలసేవేనాయక్, సర్పంచులు , సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



కదిరిలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

మరోమారు వైసిపికి అండగా నిలవండి

హిందూపురం : గత టిడిపి పాలనకు ప్రస్తుత పాలనకు తేడాను ప్రజలందరూ గమనించి మరోమారు వైసిపికి అండగా నిలవాలని వైసిపి నాయకులు వేణురెడ్డి కోరారు. రూరల్ మండలం చౌళూరు-1 సచివాలయం పరిధిలో, పట్టణంలోని ఆబాద్‌పేటలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. రూరల్ మండలంలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి దీపిక, మధుమతిరెడ్డి, పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి నాయకులు వేణురెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ పాల్గొన్నారు. వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్షాద్, ఏ బ్లాక్ కన్వీనర్ సిపిసి సాధిక్, శివశంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు షాజియా, మల్లికార్జున, రోషన్ అలీ, మణి, కిరోసిన్ బాబు, దాదు, నాగేంద్రబాబు, సునీత వెంకటేష్ రెడ్డి, ముస్తాక్, రూరల్ మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంద్రబాబు, ఎంపిపి రత్నమ్మ, వైస్ ఎంపిపి రామంజి, ఎంపిటిసి కృష్ణవేణి, సింగిల్‌విండో అధ్యక్షులు



మడకశిరలో వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

రంగనాథ్, సర్పంచి నంజప్ప, మండల కన్వీనర్ రాము, గిరి, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : 'వై ఎపి నీడ్స్ జగన్'లో భాగంగా స్థానిక చోలేమర్రి సచివాలయంలో ఎంపిపి చంద్రశేఖర్ సంక్షేమ పథాకల డిజిటల్ బోర్డ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్, ఇఒఆర్‌డి కేశవరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ఆర్ఎ.రవిశేఖర్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, మారుతిరెడ్డి, ఎంపిటిసి శివారెడ్డి, వెంకటేష్, డీలర్ కామాక్షమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామ సచివాలయంలో ఎంపిపి ఈరన్న ఆధ్వర్యంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డ్‌ను, వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : 'వై ఎపి నీడ్స్ జగన్'లో భాగంగా మండల పరిధిలోని మల్లమీదపల్లి సచివాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి వైసిపి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి బి.భవానీ, ఎంపిపి జగన్‌మోహన్, వైసిపి మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు భాస్కర్‌రెడ్డి, సర్పంచి కళావతి, వైస్ ఎంపిపి భారతి, చలపతి, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : 'వై ఎపి నీడ్స్ జగన్'లో భాగంగా పట్టణంలోని ఆరేపేట సచివాలయం పరిధిలోని తేరువీధిలో వైసిపి పట్టణ అధ్యక్షుడు పుట్టకామప్ప మున్సిపల్ ఛైర్మన్ తనయుడు జయరాజు వైసిపి జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, ఈశ్వర్(విక్రమ్), కౌన్సిలర్లు అన్సర్‌ఖాన్, శ్రీనివాసులు, అంజన్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి, ఫకృద్దీన్, గోపి, అంజలి, రమేష్, సతీష్, నగేష్, నవీన్, హారున్‌బాషా, సిగ్బత్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఎవి. రమణారెడ్డి సూచించారు. 'వై ఎపి నీడ్స్ జగన్'లో భాగంగా దిగువ చెర్లోపల్లి సచివాలయంలో ఆయన సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచి కామాక్షమ్మ, మండల కన్వీనర్ నర్సారెడ్డి, ఇఒపిఆర్‌డి అశోక్ కుమార్ రెడ్డి, సాతార్లపల్లి ఆదెప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.



హిందూపురంలో సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు వేణురెడ్డి



బత్తలపల్లిలో కార్యక్రమంలోమాట్లాడుతున్న ఎంపిపి బగ్గిరి త్రివేణిరెడ్డి,



గోరంట్ల రూరల్ : బూదిలిలో కార్యక్రమం నిర్వహిస్తున్న వైసిపి నాయకులుఇ

ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పేపర్ విడుదల

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

'నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్'(ఎన్ఎంఎంఎస్) మోడల్ పేపర్‌ను శుక్రవారం పట్టణంలోని బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎంఇఒ-2 గోపాల్‌నాయక్, హెచ్ఎం ఉమాపతి విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఈ నెల 26న ఈ పరీక్ష ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ర్యాంకులు సాధించడం సులభంగా ఉంటుందని గోపాల్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణనాయక్, సేతుమాధవ్, అన్నం సుధాకర్ పాల్గొన్నారు.

3న ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

మడకశిర : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీ ఎన్ఎంఎంఎస్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, రామకృష్ణ తెలిపారు. పట్టణంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ జిల్లా వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మడకశిర, రొళ్ల, అగళి, అమరాపురం , గుడిబండలో 'నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్' మాదిరి పరీక్ష నిర్వహిస్తున్నట్లు



మోడల్ పేపర్ విడుదల చేస్తున్న ఎంఇఒ-2 గోపాల్‌నాయక్, హెచ్ఎం ఉమాపతి

తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఉమేష్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ నాయకులు దత్తాత్రేయ, రమేష్, రమేష్‌బాబు, నాగేంద్ర, కరియన్న, రంగస్వామి, హరిప్రసాద్, శివన్న, దేవరాజు, వెంకటరాముడు, మహాలింగప్ప భూతన్న, రామకృష్ణ, ఎర్రమల వేదాచలం తదితరులు పాల్గొన్నారు.